# డర్టీ ఫోన్ కాల్స్

— ఎస్.భక్తవత్సలం

"హలో! ఎవరు కావాలి?" శ్రావ్యమయిన ఆడగొంతు వినిపించింది రామనాథానికి.

"నువ్వే"

"మీరెవరు?"

"తెలుసుకోలేదా?"

"రమేషన్నయ్యా?"

"చంపేశావు! నా గుండెల్లో నీవు గుచ్చిన బాకు వీపు నుండి బయటికొచ్చినంత ఘోరంగా ఖూనీ చేశావు!"

"ఎందుకు! ఇంతకీ ఎవరు మీరు?"

"నీ ప్రియుణ్ణి!"

"ఛీ! ఏమిటా మాటలు – హు ఆర్యూ?"

"ఐ వాంటు – యు"

"ఛీ! స్కాండ్రల్!" అని ఫోన్ పెట్టేసిన చప్పుడయింది. తలుపు గడిపెట్టే వుంది. ఎవరూ చూళ్ళేదు. తనకు చివర ఫోన్లో జరిగిన సత్కారం ఎవరూ వినలేదు. 'హు... ఇంకో నంబరు ట్రై చేద్దాం. లక్కెలా వుంటుందో!' అనుకున్నాడు రామనాథం.

"ఎవరమ్మా అది?" అవతల లావణ్యాను అడిగాడు – ఫోన్లోకి ఆమె అరుపులు, తిట్లు విన్న ఆమె తండ్రి.

"ఎవరో జులాయి రాస్కెల్ నాన్నా! అన హ్యాంగా మాట్లాడుతున్నాడు – ఫోన్ చేసి"

"ఏమి తినే పందులు. డర్టీ రోగ్స్నుంటారమ్మా – ఫర్గెటిట్", అని సముదాయించాడు లావణ్యను ఆమె నాన్న.

ఇంట్లో ఎవరన్నావున్నప్పుడు ఈ డర్టీ కాల్స్ చేయడం వీలుకాదు – రామనాథానికి. నాన్న ఆఫీసుకు వెళ్ళినప్పుడు, చెల్లెలు ఇంట్లో లేనప్పుడు వీలవుతుంది. ఎప్పుడైనా చెల్లెలు – రమ – ఇంట్లో వున్నా ఆమె దూరంగా వేరే గదిలో వున్నప్పుడు ఫోన్ మీద తన ప్రయత్నాలు చేస్తుంటాడు – రామనాథం. అవతల ఆడ గొంతు వింటే ప్రారంభిస్తాడు తన వీరంగం. చాలాసార్లు అవతల ఫోన్ టప్ మని పెట్టేస్తారు. అయినా పట్టువీడని విక్రమార్కుడిలా తిరిగి ప్రయత్నిస్తాడు – రామనాథం.

'షట్ యువర్ షిట్టీ మౌత్!' అని ఇంగ్లీషులోను – అవే మాటలు తెలుగులో తిట్టినప్పుడు, 'యూ



రోగ్!' అని, 'రాస్కెల్' అని, వెధవా!' అని, 'ఇడియట్!" అని, 'ఫూల్!' అని బిరుదులంది వచ్చాడు మాత్రం మరో నంబరు ట్రైచేస్తాడు. తను తిన్న తిట్లు వేరే ఎవరూ వినకపోవడం వల్ల బాధ లేదు. దులిపేసుకుంటాడు.

ఒక్కోసారి అవతలి వ్యక్తి తిట్టక ఎక్కిళ్ళు పెట్టి ఏడవడం వినిపిస్తుంది. అయినా, గొర్రెను కోసే కసాయివాడిలా అతని మనసులో జాలి పుట్ట కపోగా ఆ నంబర్లు మళ్ళీ మళ్ళీ ట్రై చేస్తాడు – అవతల అమాయకురాలు దొరికిందని.

ఒకసారి తన చెల్లెలు రమ ఏడుస్తూ చెప్పింది రామనాథానికి –

"ఎవడో వెధవ ఫోన్ చేసి అసహ్యంగా మాట్లా డాడన్నయ్యా!" అని. "ఆ మాటలు పట్టించు కోకు. అసలు అలాంటి మాటలు వినపడగానే ఫోన్ పెట్టేయ్!" అని సలహా ఇచ్చి సముదాయిం చాడు రామనాథం తన చెల్లెలు రమను.

అసలు ఆమె కటువంటి ఫోన్కాలేదీ రాలేదని – అలా చెప్తేనన్నా తన అన్నకు బుద్ధొస్తుందని చెల్లెలు రమ చేసిన ప్రయత్నమే అది అని రామనాథానికి తెలియదు. అది జరిగిన కొంత కాలం రామనాథంలో ఫోన్ ద్వారా తను చేస్తున్న పని మంచిది కాదన్న విచికిత్స మొదలయింది. అయినా, తిరిగి ఒంటరిగా ఇంట్లో వున్నప్పుడు అతడి బలహీనత మళ్ళీ బయటపడి – డర్టీ కాల్స్ చేయడం ప్రారంభించాడు.

***

రామనాథానికి పెళ్ళయింది. మెయిన్ హాల్లో వున్న టెలిఫోన్కు ఒక ఎక్స్టెన్షన్ బెడ్రూంలో పెట్టించడం జరిగింది. డర్టీ ఫోన్కాల్స్ చేయా లనే అతని డర్టీ హాబిట్ అతన్నొదిలి పోలేదుగాని భార్య – సుమిత్ర – ఇంట్లో వుండడం వల్ల వీలుకావడం లేదు. ఆమె పుట్టింటికి వెళ్ళినప్పుడు, ఇంట్లో ఎవరూ లేని సమయాల్లో మాత్రమే తన నోటి దురద ఫోన్ ద్వారా తీర్చుకునే ప్రయత్నం చేయగలుగుతున్నాడు

ఒక రాత్రి తన బెడ్రూంలో పడకపై రామ నాథం మాగన్నుగ నిద్రలోకి జారుకుంటుండగా ఫోన్ మోగింది. బద్ధకంగా లేచి ఫోనెత్తుకున్నాడు. అప్పటికే హాల్లోని రిసీవరు సుమిత్ర ఎత్తుకుని మాట్లాడ్తోంది.

"హలో! టు త్రి డబుల్ సిక్స్ వన్ హియర్!" అంటోంది సుమిత్ర.

"ఓ! వాటె స్వీట్ వాయిస్!"

"ఎవరు మీరు?"

"సలీం"

"ఏ సలీం? – అనార్కలి కావాలా!"

"నీవే నా అనార్కలి."

"ఎలా తెలుసు?"

"నీ తీయని గొంతు నీవు తప్పక అనార్కలి అంత అందంగా వుంటావని నా మనసుకు చెబుతోంది."

"ఏం! నీకేమన్నా పిచ్చా?"

"అవును పిచ్చి – ప్రేమ పిచ్చి."

"ఎక్కడో విన్నట్లుంది – నీ గొంతు. మధు బాబా!"

"నీ పువ్వులోని మకరంధాన్ని గ్రోలాలని – ఆ మధువును తనివితీరా పొందాలని పరితపించే తుమ్మెదను."

"నీవు తుమ్మెదవవునో కాదో గాని – ఉమ్మెత్త కాయ తిని పిచ్చి పట్టినట్లుంది – నీకు?"

"లేదు ప్రియా! నీ వెప్పుడూ నా కళ్ళలోనే వుంటావు."

"నిజంగా! అయితే నేనెలా వుంటానో చెప్పు – నా ఎత్తెంతో చెప్పు?"

"ఎత్తుకు తగ్గలావుతో – తెల్లగా వున్న నీ ఎత్తు అయిదడుగుల నాలుగంగుళాలు. ఎత్తే కాదు! నీ వైటల్ స్టాటిస్టిక్స్ కూడా చెప్తాను – 36–24–36"

"ఓ! రెండించీలు అటు ఇటుగా సరిపోతోంది. అయినా, నేను ఐశ్వర్యారాయిని కాదు."

"నా మనో నేత్రానికి నీవు మిస్ వరల్డ్వే కాదు. మిస్ యూనివర్స్వి కూడా."

"ఆహా!..."

"నీ ఎద పొంగులు నా చేత్తో తాకి తరించా లని, నీ పెదాల మధువును నా నోటితో పీల్చి నిన్ను ముద్దులతో ముంచెత్తాలని, నీ.. ..."

ఇకపై ఆ మాటలు వినలేకపోయాడు ముచ్చెమ టలు పోసిన – రామనాథం. అయినా చివర తన ధర్మపత్ని – సుమిత్ర –

"ఫోన్లో ఉత్త నోటిదూల తీర్చుకోవడమేనా! లేక ఎదురుపడి కసితీర్చుకునే సత్తా ఏమైనా వుందా?" అన్న మాటలు అతని చెవిలో పడ్డాయి. పడి గొంతెండిపోయింది. నోరు పిడచకట్టుకుపో యింది. గుండె గాబరాగా కొట్టుకొని స్పృహ తప్పే పరిస్థితిలో రామనాథం వుండగా, సుమిత్ర బెడ్రూంలోకి ఎంటరయింది. ఏం చేయాలో దిక్కుతోచక గభాల్న పడకపై పడిపోయి కళ్లు మూసుకున్నాడు – రామనాథం.

పడకపై సుమిత్ర తన పక్కన కూర్చున్నప్పుడు తన వొంటిపై తేళ్ళు, జెర్రులు పాకినట్టయింది – రామనాథానికి.

"ఏం! ఇంకా నిద్రపోలేదా?" అంది అమాయ కంగా ఆ నయవంచకి – ఆ నంగనాచి!

నరకయాతన అనుభవిస్తూ కాసేపలాగే పడు కున్న రామనాథాన్ని ఉద్దేశించి

"ఎలా పడుతుందిలే! నిద్ర – ఫోన్లో అంత ఘాటు సరససల్లాపాలు విన్నాక!" అంది సుమిత్ర.

"మీరింకోసారి అలాంటి నీచమయిన డర్టీ ఫోన్కాల్స్ జోలికి పోకుండా నేను, రమా కలిసే ఈ ఫోన్కాల్ ఏర్పాటుచేశాం" అంది అయోమ యంలో కొట్టుమిట్టాడుతున్న రామనాథంతో – సుమిత్ర.

## చెమట

"మన కంపెనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చెమటోడ్చి పనిచేయాలి. అది చూసుకోవాల్సిన బాధ్యత నీది' అంటూ ఓనర్గారు నా దగ్గర అన్నారు!"

"అలాగా! మొదటిగా నువ్వేం చేశావ్?"

"ఆఫీస్లో ఎవరూ ఫేన్ వేసుకోకూడదని సర్క్యు లర్ పంపాను."

– శ్రీనివాస్కో



ఒక్క నిమిషం ఆగు బాబు...తల దువ్వుకుంటా...!!

